క్లుప్తంగా

ప్రజా సమస్యలపై పోరాడాలి



సమావేశంలో మాట్లాడుతున్న జహంగీర్

బొమ్మలరామారం : ప్రజా సమస్యల పోరాడాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ జహంగీర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఆ పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మిగులు భూములను నిరుపేదల పంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, పున్నమ్మ, వెంకటేష్, సత్యనార యణ,యాదయ్య,సాయి, రమేష్, బాలకృష్ణ, నరేష్, వినోద్, గోపి, నర్సమ్మ, మధు సూదన్ రెడ్డి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన


ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న నాయకులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆదివారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, తాటిపాముల శేఖర్‌గౌడ్‌లు గ్రామ శాఖ అధ్యక్షుడు అయిటిపాముల పెద్దులు, కార్యదర్శి నిమ్మల మధు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కనుతాల భాస్కర్ రెడ్డి, గంజి చక్రపాణి, సాగర్ల సైదులు, రుద్ర వెంకటేష్, నకిరేకంటి ఎల్లయ్య,పోచబోయిన నర్సింహ, కర్రె రమేష్, గంజి భాస్కర్, ఆవనగంటి ప్రవీన్, మహేష్ పాల్గొన్నారు.

వాటర్ క్యాన్ల పంపిణీ


క్యాన్లను పంపిణీ చేస్తున్న రాంచంద్రం

వలిగొండ : మండలంలోని వేములకొండలో ఆదివారం వెంకటాపురం గ్రామానికి చెందిన బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచంద్రం ఆయన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పుల యాదిరెడ్డి గారు, బోళ్ల సుదర్శన్,లోడే లింగస్వామి గౌడ్, గంగాధరి దయాకర్, మందుల నాగరాజు, నాగెల్లి సందీప్, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక


సోమ వెంకటేశ్వర్లు


శ్రీనివాస్ గౌడ్

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ఎల్ఎన్ గార్డెన్‌లో ఆదివారం మోత్కూరు వర్తక వ్యాపార సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా సోమ వెంకటేశ్వర్లును, ప్రధాన కార్యదర్శిగా కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారిగా గౌరు సత్యనారాయణ, పీఆర్‌వోగా గుర్రం మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా అల్లాడి సోమేశ్వర్, కొల్లోజు శివకుమార్, సోమ సంతోష్‌కుమార్, పాశం రవీందర్‌రెడ్డి, అవిశెట్టి ముత్యం, లింగాల జైపాల్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా గూడూరు సత్యనారాయణరెడ్డి, సోమ సందీప్, బాదం శ్రీధర్, బద్దం నాగార్జునరెడ్డి, మాశెట్టి వెంకన్న, కొమ్ము సైదులు, చీమల వీరస్వామి, జెల్లా సంపత్‌కుమార్, గౌరవ సలహాదారులుగా గౌరు శ్రీనివాస్, తీపిరెడ్డి సోమిరెడ్డి, బుక్క విశ్వనాథం, ఇరుకుల్ల వెంకన్న, పులిసాని పిచ్చిరెడ్డి, అక్కెనపల్లి వెంకటేశ్వర్లు, గౌరు చంద్రశేఖర్, ఎం.భిక్షపతితో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ..

వలిగొండ : మండలంలోని నర్సాపురం గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ గ్రామ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. పార్టీ అధ్యక్షుడిగా కావటి నరేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కావటి మత్స్యగిరి, కూరెళ్ళ దేవేందర్, పీసరి వెంకట్ రెడ్డి ,సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, నరహరి, జక్కుల వెంకన్న, సంజీవ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ..

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నకరికంటి సందీప్, గౌరవ అధ్యక్షుడు సిరిపంగి కిరణ్, ఉపాధ్యక్షుడిగా ప్రసాద్, చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా చెక్క కిరణ్, ఎర్ర సాయికుమార్, కార్యదర్శులు ఇస్తారి, గణేష్, మధు, శ్రీకాంత్, కోశాధికారిగా రామకృష్ణతో పాటు కార్యవర్గ సభ్యులు అరుణ్, చందు, యశ్వంత్, హరినాథ్, నరేష్, సాయి, అవినాష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలువురు నూతన కమిటీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా రోడ్డు పనులు

- ఖాజీపేట్ – ఎర్రగుంట డబుల్‌రోడ్డు పనులకు రూ.11.30 కోట్లు మంజూరు
- గతేడాది నవంబర్‌లో ప్రారంభమైన పనులు
- నేటికీ పూర్తికాని వైనం
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు


అధ్వానంగా ఉన్న జలాల్‌పూర్ రోడ్డు


గుంతలమయంగా మారిన రోడ్డు

బొమ్మలరామారం : మండలంలోని ఖాజీపేట్ చౌరస్తా నుంచి యావపూర్, జలాల్‌పూర్ మీదుగా ఎర్రగుంట చౌరస్తా వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఆయా గ్రామాలను కలుపుతూ ఉన్న రోడ్డు గుంతలమయంగా మారి అధ్వానంగా తయారైంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతుండడంతో ప్రభుత్వం ఈ రోడ్డును డబుల్ రోడ్డు మార్చడానికి గతేడాది నిధులు మంజూరు చేసింది. 4.8కిలో మీటర్ల డబుల్ రోడ్డు పనులకు ఆర్అండ్‌బీ నిధుల నుంచి రూ. 11.30కోట్లు కేటాయించింది. దీంతో గతేడాది డిసెంబర్ 24న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య డబుల్‌రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కాగా పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ ఖాజీపేట్ చౌరస్తా నుంచి యావపూర్ తండా వరకు కేవలం ఒక కిలో మీటర్ వరకే రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేశారు. ఎర్రకుంట చౌరస్తా వరకు 3.8 కిలో మీటర్‌ల మేర మిగిలిన పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయి.

అధ్వాన రోడ్డు.. తప్పని అవస్థలు

యావపూర్ నుంచి ఎర్రకుంట చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో ఆయా గ్రామాల ప్రజలతో పాటు నిత్యం ఈ రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై మోకాల్లోతు గోతుల ఏర్పడడంతో ఈ రోడ్డుపై ప్రయాణమంటేనే వాహనదారులు జంకుతున్నారు. అసలే వర్షాకాలం కావడంతో రోడ్లపై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిలిచి గుంతలు కన్పించక ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. జలాల్‌పూర్ గ్రామానికి వెళ్లేందుకు ఈ రోడ్డే దిక్కు కావడంతో గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. ఈ రోడ్డుపై ఆటోలు కూడా నడవకపోవడంతో పలుమార్లు కాలి నడకన గ్రామానికి చేరుకోవాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి అసంపూర్తిగా నిలిచిన రోడ్డు పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



రోడ్డు పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. గ్రామానికి పాఠశాలల బస్సులు రాకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఆటోలు సైతం నడపడం లేదు. సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో కాలినడక గ్రామానికి చేరుకుంటున్నాం. ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి డబుల్ రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుతున్నాం

– రంగపురం స్వామి, జలాల్‌పూర్.

పనులు పూర్తి చేయాలని ఆదేశించాం

ఖాజీపేట్ నుంచి ఎర్రకుంట చౌరస్తా వరకు 4.8 కిలోమీటర్‌ల మేర చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు కిలో మీటర్ మేర పూర్తయ్యాయి. మిగతా చోట కల్వర్టులు నిర్మాణాలు పూర్తి చేశారు. త్వరగా విస్తరణ పనులు పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశాం.

– భరత్, ఆర్అండ్‌బీ ఏఈ

రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి కృషిచేయాలి


రామన్నపేట : ఎన్నిక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి

రామన్నపేట: రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి కృషిచేయాలని పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం రామన్నపేటలో జరిగిన పెన్షనర్స్ అసోసియేషన్ మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ డీఏలు ఇవ్వాలని, హెల్త్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంగుల రాంరెడ్డి, ప్రధానకార్యదర్శిగా గోదాసు అంజయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా బోగోజు గోవర్ధన చారి, ఉపాధ్యక్షులుగా కె.సుదర్శన్, సీహెచ్ పుష్పకళ, జాయింట్ సెక్రటరీగా వి.సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా టి.భిక్షపతి, ప్రచార కార్యదర్శిగా టి.మల్లికార్జున్, జిల్లా కౌన్సిలర్‌గా మన్సూర్‌అలీ, శంకరయ్య ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి


మాట్లాడుతున్న ఈర్లపల్లి ముత్యాలు

వలిగొండ : ఎన్నికల సమయంలో గ్రామీణ కళాకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళాకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ కళాకారులను ఆదుకుంటామని వారికి గుర్తింపు కార్డులు, ఇళ్ల స్థలాలు, పెన్షన్ ఇస్తామని ప్రకటన చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ కళాకారులను గుర్తించకుండా విస్మరిస్తుందన్నారు. కార్యక్రమంలో గంటపాక శివకుమార్, మద్దూరి ఐలయ్య, దేశపాక రవి, నరసింహ కొల్లూరి శ్రావణి, బండారు మనీషా, పిట్ట గాలయ్య, గడ్డం పాండురంగం, సంఘపాక స్వామి, ప్రవీన్ పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి సహకరించాలి

భువనగిరి : పట్టణంలోని కిసాన్‌నగర్‌లో పెద్దమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణానికి సహకరించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నర్సింహ అన్నారు. ఆదివారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు ఇట్టబోయిన గోపాల్, విజయకుమార్, జహంగీర్, శ్రీనివాస్, మల్లేష్, నాగరాజు, ఉడుత భాస్కర్, వెంకటేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


మాట్లాడుతున్న నాగం వర్షిత్ రెడ్డి

చౌటుప్పల్ : స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు మరిచిపోయారని.. మార్పు పేరుతో అధికారంలోకి వచ్చి దోపిడీకి తెరలేపిన పార్టీకి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కై రంకొండ అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి శాగ చంద్రశేఖర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఊడుగు వెంకటేశం, యాదయ్య, గోశిక పురుషోత్తం, కట్ట కృష్ణ, లగ్గోని పాండు, పొట్టబత్తిని బాలరత్నం, దిండు భాస్కర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి


రోడ్లను పరిశీలిస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

చౌటుప్పల్ రూరల్ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ డిమాండ్ చేశారు. మండలంలోని పంతంగి గ్రామంలో ఆదివారం పోరుబాట కార్యక్రమం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, మండల కార్యదర్శి గుడ్డేటి సుర్జిత్,జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్, గందని లక్ష్మీపతి, నత్తి నరేష్, నాయకులు నక్క లింగస్వామి,రొడ్డ శివకుమార్,రాజ్‌పెరియార్,సిద్దగోని శ్రీకాంత్,బోయ సాయికిరణ్,నేరడి సన్నీ, బోయ నగేష్, పృథ్వీరాజ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ బలోపేతానికి కృషి


కాంగ్రెస్ జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్

భువనగిరిటౌన్ : కాంగ్రెస్ సేవాదళ్ బలోపేతానికి కృషి చేయాలని మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. ఆదివారం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని సీతానగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, టౌన్ సేవాదళ్ అధ్యక్షుడు ఠాకూర్ ప్రకాష్, బత్తిని జితేందర, కవిత, ఉడుత రమేష్, గోపే శివ, చేగూరి అమరేందర్, సిరిపంగ ప్రశాంత్, కానుగుంట్ల శశి, సాయి, కార్తీక్ వేషాల ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత గ్రంథంపై ప్రచారం

మోత్కూరు : మండలంలోని పనకబండ, రాగిబావి గ్రామాల్లో ఆదివారం త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథంపై ఆదివారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి సభ్యులు దేవేంద్ర, లింగస్వామి, లక్ష్మీనారాయణ, భాస్కర్, రామకృష పాల్గొన్నారు.

మన్ కీ బాత్ వీక్షణం


చౌటుప్పల్‌లో మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బీజేపీ నాయకులు


చౌటుప్పల్ : పీఎం నరేంద్ర మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 28, 29వ బూత్‌లలో బీజేపీ నాయకులు వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, పట్టణ కమిటీ అధ్యక్షురాలు కడారి కల్పన, బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్‌రెడ్డి, బాతరాజు ప్రవీణ్, జంగయ్య పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని నాగారంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని ఆదివారం బీజేపీ నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో బోల్ల సుదర్శన్, కొప్పుల యాది రెడ్డి, మందుల లక్ష్మీ, లింగస్వామి గౌడ్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి : మండలంలోని తాజ్‌పూర్ గ్రామానికి చెందిన ఎస్కే జహంగీర్ ఇటీవల మృతి చెందాడు. ఆయన కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో పాటు పలువురు నాయకులు, యువకులు కలిసి సమకూర్చిన రూ. 20వేలను ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన దేవునూరి బాలయ్యకు రూ. 30వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ర్యాకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బోమ్మారపు సురేష్, రమేష్, వేణు పాల్గొన్నారు.

శిథిలావస్థలో వాటర్ ట్యాంక్


శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఉన్న వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. 25ఏళ్ల క్రితం గ్రామంలో తాగునీటి సరఫరా కోసం నిర్మించారు. ప్రస్తుతం ఈ ట్యాంకు కింది భాగంలో, పిల్లర్లకు ఇనుప చువ్వలు తేలడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నివాసగృహాల మధ్యలో ట్యాంకు ఉందని..నిర్లక్ష్యం చేస్తే ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని పలువురు వాపోతున్నారు. శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంకుకు మరమ్మతులు చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం


చౌటుప్పల్ : నిరసన ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నాయకులు


సంస్థాన్ నారాయణపురం : రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

చౌటుప్పల్ : ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్‌గాంధీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధాని తల్లిపై రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సభ్యసమాజం తలదించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శాగ చంద్రశేఖర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఊడుగు యాదయ్య, వెంకటేశం, కట్ట కృష్ణ, గోశిక పురుషోత్తం, బాలరత్నం, దిండు భాస్కర్, లగ్గోని పాండు, ఎల్లంకి పాండు, పబ్బతి శేఖర్, చౌట దేవేందర్, పందుల శరత్ పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని బీజేపీ దళితమోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య డిమాండ్ చేశారు. ఆదివారం రామన్నపేటలో రాహుల్‌గాంధీ వ్యాఖ్యలను నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు వనం అంజయ్య, డోగిపర్తి సుభాష్, దావనూరి వెంకటేశం, అక్కెనపల్లి సైదులు, జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, కంభంపాటి శివరంజన్, బట్టి రమేష్, రేపాక లింగస్వామి, బి.రమేష్, పెండెం శ్రీను, చిన్నపాక స్వామి, సైదులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు, కురాకుల వెంకన్న, నర్సిరెడ్డి, నవీన్, కుమారస్వామి, ఇమ్మానియల్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : పీఎం నరేంద్ర మోదీ తల్లిపై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖలు చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాగా నిరసన చేస్తున్న బీజేపీ నాయకులును పోలీస్‌లు అదుపులోకి తీసుకొనే క్రమంలో పోలీస్‌లకు, నాయకులు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్, నాయకులు బచ్చనగోని దేవందర్, జక్కలి రాజు, దాసోజు వెంకటాచారి, రఘు, లక్ష్మినారాయణ, యాదగిరి, వెంకటేష్, సుధాకర్‌రెడ్డి, వెంకటేష్, బీరయ్య, నర్సింహ, జంగయ్య, ఇంద్రసేనారెడ్డి, గిరిబాబు, మంజునాథ్‌రెడ్డి, రమేష్, సాయి పాల్గొన్నారు.

హోమాలు.. అన్నదానాలు


భువనగిరి : ఉమామహేశ్వర భక్తి భజన మండలి, భవాని యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి వద్ద హోమం నిర్వహిస్తున్న భక్తులు


మోత్కూరు: అన్నదానం చేస్తున్న శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు


భూదాన్‌పోచంపల్లి : పద్మానగర్‌లో ..


ఆలేరు : పోచమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద పూజలు చేస్తున్న భక్తులు

బీసీ రిజర్వేషన్లపై తీసుకున్న నిర్ణయం హర్షణీయం

మోత్కూరు : బీసీ రిజర్వేషన్లను 42కు శాతం పెంచేందుకు రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు సరైన రిజర్వేషన్లు లేక విద్య, వైద్య, రాజకీయ రంగాల్లో పూర్తిగా వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని ఆయన కోరారు. సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకుడు కలిమెల నర్సయ్య, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, స్థానిక నాయకులు లింగంపల్లి రఘువర్ధన్‌రావు, మహ్మద్ అలీ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు చేపట్టాలి

వలిగొండ : మండల కేంద్రంలో శిథిలావస్థలో బస్టాండ్‌కు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తేవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు. ఆదివారం డీవైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ ను సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కవిడే సురేష్, ద్యానబోయిన యాదగిరి,అనగంటి గణేష్,తుర్కపల్లి సాయి,మైసోళ్ల నరేందర్,శివ తదితరులు పాల్గొన్నారు .

హక్కుల సాధనకు ఉద్యమించాలి

యాదగిరిగుట్ట : హక్కుల సాధనకు ఎరుకల కులస్తులు ఉద్యమించాలని ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మానుపాటి కృష్ణ అన్నారు. యాదగిరిగుట్టలో ఎరుకల జెండాను ఎగురవేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పరుషరాం, యాకయ్య, మంజుల, పెంటయ్య, రాజు, వెంకటేష్, చిన్న రాజు, రుద్రాక్ష మహేష్ పాల్గొన్నారు.

రూ.78వేలు పలికిన గణేశ్ లడ్డూ


కుడికాల రాంనర్సింహకు లడ్డూ అందజేస్తున్న ఉత్సవ కమిటీ నిర్వాహకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ఏకేఎల్‌బీ వీవర్స్ మార్కెట్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి శోభాయాత్రను ఆదివారం నిర్వహించారు. స్వామి వారి లడ్డూను రూ.78వేలకు కుడికాల రాంనర్సింహ, శాలువాను సబ్బుగాని శంకర్ రూ.18వేలకు దక్కించుకున్నారు. అలాగే మండపం వద్ద ఏర్పాటు చేసిన లక్కీ డ్రాలో రూ.22వేల పట్టుచీరను అంకం శాన్విక, ద్వితీయ బహుమతి రూ.15వేల విలువైన పట్టు చీరను చెరుకు లింగస్వామి దక్కించుకున్నారు. అనంతరం డప్పువాయిద్యాలు, యువకుల నృత్యాల మధ్య గణేశ్ శోభాయాత్ర నిర్వహించి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో అర్బన్‌బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, వీవర్స్ మార్కెట్‌అధ్యక్షుడు గుండు శ్రీరాములు, మాజీ కౌన్సిలర్ భోగ భానుమతి విష్ణు, సంగెం చంద్రయ్య, పాలాది యాదగిరి, భోగ నటరాజ్, నామాల శ్రీనివాస్, గంజి యుగేందర్, సూరెపల్లి శ్రీనివాస్, కర్నాటి నర్సింహ, సత్యనారాయణ, భాస్కర్, జగదీశ్, భాను, రచ్చ శ్రీనివాస్, సుంకి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక


కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

వలిగొండ : మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముద్దసాని రాం చంద్రారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మామిడి సత్తిరెడ్డి, పబ్బు ఎల్లయ్య, అంజిరెడ్డి, షేక్ పాతిమ బీ, హైదర్, కమల్ సాబ్,రీజ్వన, సద్దాం హుస్సేన్ మౌలబీ, షేరీఫ్, సయ్యద్ ఖాదీర్, సయ్యద్ అబ్దుల్, షేక్ హైదార్, సాబ్ పాల్గొన్నారు.

నేడు సంతాప సభ

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణ కేంద్రంలో సోమవారం ఇమామ్ హుస్సేన్ ఆఖరి సంతాప ధార్మిక సభను నిర్వహించనున్నట్లు షియా ముస్లిం సంఘం అధ్యక్షుడు సయ్యద్ రాజా హుస్సేన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.